
మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# సిట్టింగ్‌కే మళ్లీ చాన్స్..!

- మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- నాగర్‌కర్నూల్ బరిలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ?



ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి5, ప్రభాతవార్త:** మహ బూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేరును ఖరారు చేస్తూ గులాబీ బాస్ ప్రకటించారు. సిట్టింగులను మారుస్తారంటూ కొన్ని రోజులుగా జరుగు తున్న ప్రచారాలను తిప్పి కొడుతూ మన్నెకు మరోసారి అవకాశం కల్పించారు. ఈమేరకు హైదరాబాద్‌లో మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజ కవర్గాల నేతలతో కేసీఆర్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలమూరు అభ్యర్థిని ఫైనల్ చేశా రు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ విషయంలో బీఎస్పీతో పొత్తు పెట్టుకునే దిశగా కేసీఆర్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఎంపీ అభ్యర్థిగా ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా మహబూబ్‌నగర్ ఎంపీగా మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి పోటీలో ఉంటారని రాజకీయ వర్గాల్లో చర్చలు జరిగాయి. ఇటీవల జేపీఎన్‌సీఈ అధినేత కేఎస్ రవికుమార్ కూడా బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. అయితే ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేరు ఖారురు చేయనున్నట్లు సమాచారం. మహబూబ్‌నగర్ పార్లమెంట్ విషయంలో మాత్రం అధినేత సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికే టికెట్ కేటాయిస్తూ గులాబీ నిర్ణయం తీసుకున్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి..

ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికుల ప్రాంతాల్లో తనిఖీ చేయాలి....

గంజాయి సాగు చేసేవారి పై కఠిన చర్యలు తీసుకోవాలి...

డీ అడిక్షన్, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం...

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 5, ప్రభాతవార్త :** జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్‌లు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ లో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ (ఎన్‌సీఓఆర్‌డీ కమిటీ) జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా నియంత్రించే దిశగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికుల ప్రాంతాల్లో తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. మందు కల్లు, బెల్టు షాపులను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ పొలాల్లో ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు ఉంటే పసిగట్టాలని సాగు చేసేవారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయిని మొక్కల సాగు పై నిఘా ఉంచేలా ఎ.ఈ.ఒ లను ఆదేశించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నషా ముక్త్ భారత్ లో భాగంగా డీ అడిక్షన్ కేంద్రాలను, కౌన్సి లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగ నియంత్రణ లో ఉందని, అయినప్పటికీ నీ ఎప్పటికప్పుడు కళాశాలల్లో అవగాహన కల్పిస్తూ మెడికల్ షాపు, బెల్ట్ షాపుల పై నిఘా పెడుతూ యువతకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచీత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మి, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## తెలంగాణతో సత్సంబంధాలు కొనసాగిస్తాం కేంద్ర మాజీ మంత్రి వెల్లడి..

**ఆత్మకూర్ మార్చి 5 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ తెలంగాణ ప్రాంతంతో తాము సత్సంబంధాలు కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆయన ఆత్మకూరు మండల పరిధిలోని మల్లాపూరం ఆంజనేయ స్వామి, వెంకటేశ్వర్లస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి ఆత్మకూర్ కు చేరుకోగానే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు యాదవ్ రహమతుల్లా నల్లగొండ శ్రీనివాసులు తదితరులు సాధారణంగా ఆహ్వానిస్తూ మల్లాపురం ఆంజనేయస్వామి దేవాలయం దగ్గరకి తీసుకెళ్లారు అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తాము బాల్యాబ్ దశల నుంచి హైదరాబాద్‌లోనే విద్యాభ్యాసం కొనసాగినందున తెలంగాణ ప్రాంతంతో సంబంధాలతోనే కొనసాగుతున్నామని రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు కనీసం రాష్ట్ర రాజధాని కూడా ఏర్పాటు చేసుకోకపోవడం తమ దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి బాగానే కొనసాగుతుందని రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా అభివృద్ధి పయనం కొనసాగిస్తామని ఆయన వివరించారు. 2 రాష్ట్రాల తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో కలిగి ఉండాలని పూజలు నిర్వహించినట్లుగా ఆయన వెల్లడించారు. కేంద్ర మాజీ మంత్రి దేవాలయాలకు చేరుకోగానే వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు.



ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మాజీ మంత్రి



- ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తొలిసారి మహబూబ్‌నగర్‌కు..
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయయాత్ర ముగింపు సభ
- ఎంవీఎస్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహణ
- ఏర్పాట్లు పరిశీలించిన వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం, జిఎంఆర్
- సీఎం వరాలపై జిల్లా ప్రజల ఎదురుచూపు

# నేడు పాలమూరు గడ్డపై..

# ప్రజా దీవెన సభ..!

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త:** పాలమూరు బిడ్డగా టీపీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి, అనతికాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్‌లో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేశారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర ముగింపు సభ మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో బుధవారం సాయంత్రం నిర్వహించే ప్రజా దీవెన సభకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈమేరకు మంగళవారం వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జి మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సభా ఏర్పాట్లను పరిశీలించారు.

**జిల్లా ప్రజల ఎదురుచూపులు..**

సీఎంగా రేవంత్‌రెడ్డి ఉమ్మడి పాలమూరులో రెండో సభ. మొదటగా కోస్గిలో నిర్వహించిన బహిరంగ సభలో కొడంగల్ నియోజకవర్గానికి వరాలు కురిపించారు. రూ.4400 కోట్ల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇదే క్రమంలో బుధవారం పాలమూరులో జరిగే ప్రజాదీవెన సభలోనూ సీఎం వెనుకబడ్డ జిల్లా సీఎం వరాలు కురిపిస్తారని జిల్లా ప్రజలు వేల కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నది. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా, 200యూనిట్ల ఉచిత్ విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ల పథకాలను అమలు చేశారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. 2లక్షల రుణమాఫీపై కూడా ఇప్పటికే స్పష్టంగా తెలిపిన విషయం తెలిసిందే. అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి పాలమూరు బీడు భూములకు నీళ్లు పారించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రాజెక్టు పూర్తయి నీళ్లొస్తే వ్యవసాయరగంతో అనుబంధరంగాలు సైతం ఊపందుకుంటాయి. దీంతోపాటు తాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయి. సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు ప్రాజెక్టు ఎప్పటి వరకు పూర్తి చేస్తారమే విషయమై ప్రజలకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.



ఎంవీఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభా వేదిక

**పాలమూరు న్యాయ యాత్ర ముగింపు..**

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయ యాత్ర పేరుతో మక్తల్ నియోజకవర్గం నుంచి కృష్ణ నుంచి ప్రారంభించి కొడంగల్‌లో ముగింపు సభ ఏర్పాటు చేసేలా యాత్ర ప్రారంభించారు. ముగింపు సభకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించాలని వంశీచంద్‌రెడ్డి భావించారు. అయితే కోస్గి సీఎం బహిరంగ సభ ఇప్పటికే పూర్తి కావడంతో మహబూబ్‌నగర్‌లో ముగింపు సభ నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేసి అందుకు అనుగుణంగా యాత్ర కొనసాగించారు. మొత్తం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 25రోజులు యాత్రం కొనసాగింది. రాత్రి పగలు, ఎండా, వడగాలు అన్నిటిని తట్టుకుంటు ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ తన ప్రణాళికలు వివరిస్తూ ముందుకు సాగారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో పాలమూరుకు ఒరిగింది ఏం లేదని ఎత్తిచూపుతూ వచ్చారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు తప్పా ఒక్కటి కొత్తగా నిర్మించలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా 27వేల కోట్ల ఖర్చు చేసి కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదని ప్రజలకు వివరించడంతో సఫలీకృతుడయ్యారు. ఈక్రమంలో తననకు ఎంపీగా గెలపించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని కాబటి, కేంద్రంలో పాలమూరు గొంతు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలంటూ ప్రజలను కోరారు. అయితే పాలమూరు పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడం వంశీ గెలపునకు మరింత దోహదం చేయనున్నాయిని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



ఏర్పాట్లను పరిశీలిస్తునసన వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం, జిఎంఆర్

**ఏర్పాట్ల పరిశీలన..**

క్రిస్టియన్ పల్లి వద్ద ఎంవీఎస్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించే ప్రజాదీవెన సభా ఏర్పాట్లు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డితోపాటు డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ నాయకులతో కలిసి పరిశీలించారు. హెలీప్యాడ్ ల్యాండింగ్‌తోపాటు సభా వేదికను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహలకులకు సూచించారు. వారివెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డీసీసీ కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, నాయకులు మారెపల్లి సురేందర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ , డీఎస్పీలు వెంకటేశ్వర్లు, లక్ష్మన్ పాల్గొన్నారు.


# యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు..!

- మున్సిపాలిటి సహకారంతో అక్రమ వెంచర్ల ఏర్పాటు...
- రిజిస్ట్రేషన్లు అయిన ప్లాట్ల భూమికి రైతుబంధు తీసుకుంటున్న రియల్ వ్యాపారి...
- చూసి చూడనట్లు వ్యవహారిస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు...

**కల్వకుర్తి, మార్చి 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 7వ వార్డులో సర్వే నెంబరు 746/ఈ/1లో అక్రమంగా 4 ఎకరాల్లో అక్రమ వెంచర్ చేసి సామాన్య ప్రజానీకి ప్లాట్లు విక్రయించి అందినకాడికి దోచుకున్నారని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు గోరటి శ్రీనివాస్, బాలునాయక్, రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షానవాజ్‌ఖాన్‌లు మాట్లాడుతూ కె.నరేందర్, నల్ల మహేందర్, పాషం భాస్కర్ల గారి నుంచి భావండ్ల మధు సర్వే నెం.746లో 6 ఎకరాల ఒక గుంటల భూమిని కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం.13460/2006 ద్వారా కొనుగోలు చేశారు. తదనంతరం 2 ఎకరాల భూమిని డి.టి.సి.పి వెంచర్ చేసి విక్రయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం తీసుకొచ్చి రెగ్యులరైజ్ లేని భూములను రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించడంతో దీనిని ఆసరాగా తీసుకున్న సదరు రియల్ వ్యాపారి ఒక దస్తావేజు లేఖరి, మున్సిపల్ శాఖ అధికారుల సహకారంతో కలిసి తన పేరిట ఉన్న సర్వే నెం.746/ఈ/1లోని 4 ఎకరాల భూమిలో అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు కుచ్చుటోపి పెట్టి ఎల్ఆర్ఎస్ ద్వారా ల్యాండ్ రెగ్యులరైజ్ చేశామని సూచిస్తూ ప్లాట్లను విక్రయించి కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లను చేపట్టారు. 745,746 సర్వే నెంబర్లలో ఉన్న ఇతరుల భూమికి చేసిన నాలా కాపీ ప్రొసిడింగ్ 2005లో మంజూరైనది. సదరు రియల్ వ్యాపారి మాత్రం 2006లో భూమి కొనుగోలు చేసి 2005లో మంజూరైన ప్రొసిడింగ్ కాపీ నెం.డి3/4815/2004 జత చేసి దస్తావేజు లేఖరి సహాయంతో ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించారు. మొదట కొన్ని ప్లాట్లకు ఒక దస్తావేజు ఏర్పాటు చేసి అట్టి వాటిని రిజిస్ట్రేషన్ చేసి అట్టి దస్తావేజుల ఆధారంగా మిగతా ప్లాట్ల క్రయ విక్రయాలు చేపట్టారు. ఇట్టి విషయమై గతంలో ఎన్నో సార్లు సబ్ రిజిస్ట్రార్‌కు, మున్సిపల్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా రియల్ వ్యాపారికి సహాయ సహకారాలు అందించారని వారు పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి రాళ్లను తొలగించిన సదర్ వ్యాపారి మాత్రం అట్టి రాళ్లను తిరిగి ఏర్పాటు చేసి వెంచర్‌లో ఏర్పాటు - మిగతా4లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు



GOVERNMENT OF ANDHRA PRADESH
COLLECTORATE :: MAHABUBNAGAR

No.D3/4815/2004.

PROCEEDINGS

Present:- Sri T.A. JAYACHANDER, Dist. Revenue Officer & Addl.Dist.Magistrate, Mahabubnagar.

Sub:- Conversion – Mahabubnagar Division – Kalwakurthy Mandal and village – Conversion of Agril. lands in to Non-Agril. Sy.No.745 Extent 10-37 gts and Sy.No. 746 Extent 10-27 gts – Convert in to Non-Agril. Purpose – Orders issued – Reg.

Read:- 1. G.O.Ms.No.363 Rev. (W) Dept.Dt: 22-05-1985.
2. M.R.O., Kalwakurthy Lr.No.1/1234/2003. Dt: 22-09-2004.

ORDER:

The Mandal Revenue Officer, Kalwakurthy has submitted proposals vide reference 2nd read above for conversion of Agricultural lands in Sy.No.745 Extent 10-37 gts and Sy.No. 746 Extent 14-27 gts situated at Kalwakurthy village and Mandal into Non-Agricultural purpose in favour of Bawandla Bagya Rekha, Bawandla Madhu and T. Sekhar Reddy.

In the circumstances reported by the Mandal Revenue Officer, Kalwakurthy and as recommended permission is here by accorded for conversion of the Agril.Land bearing Sy.No.745 Extent 10-37 gts and Sy.No 746 Extent 14-27 gts situated at Kalwakurthy village and Mandal for Non-Agril. Purpose under rule 70 of the A.P. (TA) Land Revenue Rules 1951 read with orders contained in the reference 1st read above.

The Mandal Revenue Officer, Kalwakurthy is requested to fix and Collect the Non-Agril land Assessment from the ensuing year and report compliance after making necessary entries in the records.

These orders are issued for the purpose of conversion of land in to Non-Agril. Purpose but not on title.

The applicant is directed to take all safety measures as per rule contained if they use the land for Industrial/Housing purposes.

DIST.REVENUE OFFICER,
MAHABUBNAGAR.

To
Bawandla Bagya Rekha, Bawandla Madhu and T. Sekhar Reddy.
Copy to Revenue Divisional Officer, Mahabubnagar.
Copy to Mandal Revenue Officer, Kalwakurthy.
Copy to Asst.Director of S&LR Mahabubnagar for necessary action.
Copy to S.F. D3 Section.

అక్రమ వెంచర్‌లో ఏర్పాటు చేసిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో జతపర్చిన 2005 ప్రొసిడింగ్ కాపీ

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

**ఐడిఓసిలో అధికారులతో సమీక్షలో కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 05 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయపు సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మార్చి 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాల ప్రధాన పర్యవేక్షకులు, శాఖాధికారుల సన్నాహక సమావేశం జరిగింది. జిల్లాలో 59 పరీక్షా కేంద్రాల్లో 12865 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన సూచనలు ఆదేశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవిందర్ సమావేశంలో పాల్గొన్న ప్రధాన పర్యవేక్షకులు, శాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులకు వివరించారు. మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రంలో వాడడం నిషేధించబడిందని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలన్ని అందుబాటులో ఉంచాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ జి. కమలాకర్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ కార్యదర్శి వి. వెంకట్రాముడు, సిఎంఓ బాలుయాదవ్ బైకానీ, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఇతర విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్



హాజరైన అధికారులు

# మా సంకల్పం వికసిత భారత్..!

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 05 ప్రభాతవార్త :** ప్రధానిమోదీ 9ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం జరిగిందని, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ముందుకెళ్తుందని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఎం జన్‌ధన్, పీఎం సురక్షభీమా, పీఎం జీవన్‌జ్యోతి, భీమా యోజన, అటల్ పెన్షన్, పిఎం సానిధి యోజన ఇలాంటి ఎన్నో పథకాలను అమలు చేసి అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించారన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం అని, ప్రతి ఏటా కుటుంబానికి 5 లక్షల ఆరోగ్య భీమా అందిస్తుందన్నారు. రాష్ట్రంలో 75.75 లక్షలకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీచేసి, 5213 ఆరోగ్యశ్రీ కేంద్రాలు ప్రారంభించడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఉచిత సార్వత్రిక ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. సాధికారాపై మహిళలకు భరోసా ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద 11.22 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పీఎం ముద్రా యోజన



సమావేశంలో మాట్లాడుతున్న బండారి శాంతికుమార్

## రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

**కేంద్రం సహకారం లేనిదే రాష్ట్రం అభివృద్ధి చెందదు**

**మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కోశాధికా బండారి శాంతికుమార్**

ద్వారా 61.87లక్షలకు పైగా ముద్రారుణాలు 58శాతం మహిళలకే ఇవ్వడం జరిగిందని, సుకన్య అభివృద్ధియోజన బాలికల పేరిట 12లక్షల ఖాతాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఆహార భద్రతకు భరోసా తెలంగాణ ప్రజలకు పీఎం గరీబ్‌కళ్యాణ్ అన్న యోజన కింద 35.21లక్షల టన్నులకు పైగా ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీ చేస్తున్న విషయాన్ని వివరించారు. స్వదేశీ దర్శన్ పథకం కింద తెలంగాణలో ఇతివృత్య అధారిత పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధికి 268.39కోట్ల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యావరణ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధికి 91.62కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. అలంపూర్‌లోని జోగులాంబ దేవి ఆలయం ప్రసాద్ పథకం కింద అభివృద్ధికి 36.73కోట్లు, అలంపూర్ - మిగతా4లో..



## ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేద్దాం...

### ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తిటౌన్, మార్చి 5, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్‌డిగ్రీ కళాశాల ఆవరణలో మధ్యాహ్నం 4గంటలకు నిర్వహిస్తున్న ప్రజా దీవెన బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది. ఈ బహిరంగ సభకు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభిమానులు ముఖ్య నాయకుడు, పెద్దలు, పార్టీ శ్రేణులు, జడ్పిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ మహిళా సంఘాల సభ్యురాలు, యువకులు, పార్టీ శ్రేణులు, భారీ ఎత్తున తరలిరావాలని ప్రతి గ్రామం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయల్దేరి సభ ప్రాంగణానికి చేరుకోగలరు అన్ని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరికీ పిలుపును ఇచ్చినారు.

## సాతర్లలో వాల్మీకి గుడి నిర్మాణానికి 51 వేల విరాళం



**ఇటిక్యాల మార్చి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సోదరుల గ్రామంలో వాల్మీకి గుడి నిర్మాణానికి మంగళవారం మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ సోమనాద్రి ఆయన నివాసంలో సాతర్ల గ్రామ వాల్మీకులకు 51 వేల రూపాయల చెక్కును అందజేశారు. సాతర్ల గ్రామస్తులు గ్రామంలో వాల్మీకి గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని ట్రస్టు చైర్మన్ సోమనాద్రి దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆయన సాతర్ల గ్రామంలో వాల్మీకి గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా 51 వేల రూపాయలు చెక్కును గ్రామ వాల్మీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుబాబు, తిమ్మప్పగౌడ్, సిరాజ్ టి.నారాయణ, మిద్దె బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ ఆలయాలను దర్శించుకున్న ఆర్డీవో



**అలంపూర్ మార్చి 5 ప్రభాతవార్త:** అలంపూరులో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం ఐదవశక్తి పీఠం జోగులాంబ అమ్మవారి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన గద్వాల ఆర్డీఓ రాంచందర్ మంగళవారం దర్శించుకున్నారు. ఈఓ పురేంద్ర కుమార్, ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వారికి స్వామి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేయించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ మంజుల, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా బాల చంద్రుడు




**గద్వాల ప్రతినిధి మార్చి 5 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల పట్టణ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బాలచంద్రుడు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మంగళవారం ఆయన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయాల్లో బాధ్యతలు తీసుకున్నారు. గద్వాల పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి బదిలీపై ట్రాఫిక్ ఎస్సై గా వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా ఇక్కడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన విజయ్ భాస్కర్‌ను గద్వాల హెడ్ క్వాటర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై టి.బాలచంద్రుడు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కు ప్రజలంతా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించలేదని పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు కూడా మద్యం తాగి వాహనం నడపకూడదని వాహనం నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్సై తెలియజేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

### మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు :ఎస్సై



**పెబ్బేరు మార్చి 5 ప్రభాతవార్త:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సూచించారు. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని కొత్తకోట బైపాస్ సమీపంలో పోలీసు సిబ్బందితో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్సు, సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనం నడిపే సమయంలో హెల్మెట్ , కారు నడిపేటప్పుడు సీటు బెల్టులను తప్పనిసరిగా ధరించాలన్నా రు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలను నడిపి ప్రమాదాలకు గురైతే వారి తల్లి దండ్రులు శిక్షార్హులవుతారని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వారితో పాటు ఇతరుల జీవితాలు నాశనమవుతాయని పేర్కొన్నారు.. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## జోగులంబా క్షేత్రం బ్రహ్మోత్సవ శోభితం.



**అలంపూర్ మార్చి 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక శక్తి పీఠం దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. మార్చి 8 వరకు మహా కుంభాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయి. ఈ నెల 7 నుంచి 11 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ పాలక మండలి ఏర్పాట్లు చేసింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు, ఈఓ పురేంధం కుమార్ తెలిపారు. 9న రథోత్సవం అదే రోజు రాత్రి 2 గంటలకు కళ్యాణోత్సవం, నందివాహన సేవ, హంసవాహన సేవ, 10గంటలకు రుద్రోహోమం ఉంటాయి. 10వ తేది ఆదివారం రోజున రావణ వాహన సేవ, అశ్వ వాహన సేవ, 11వ తేది సోమవారం పూర్ణాహుతి చివరగా ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

## నిర్మాణ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు..



**ఇటిక్యాల మార్చి 5 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండల పరిధిలోని షేకుపల్లిలో 5 లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ నాయకులు, నీలి శ్రీనివాసులు, సోమనాద్రి, యువరాజు, జయ చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తూ మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు..ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మంజూరైన సిసి రోడ్డును ఆయన సూచన మేరకు పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు.

## ఉప్పునుంతలలో కరదీపిక విడుదల..



**ఉప్పునుంతల, మార్చి 05 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో పదర మండలం రాయలగండిలో జరిగే శ్రీ లక్ష్మిచెన్న కేశవస్వామి కళ్యాణ మహోత్సవం జాతర ఆహ్వాన పత్రికలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈనెల 11 నుంచి 16 వరకు జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వాన పత్రికను విడుదల చేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కంసానిపల్లి మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది కర్నె లక్ష్మినారాయణ, నాసరయ్య, కుంద మల్లికార్జున్, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, బిసి సెల్ మండల నాయకులు మడ్డి తిరుపతయ్యగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, సిహెచ్ శ్రీను, పాతుకుల రాంచంద్రయ్య, సహదేవ్ పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పక్కాగా అమలు చేయాలి...

- భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా
- తీసుకోవాల్సిన చర్యల పై నివేదిక ఇవ్వాలి...
- మండలాలవారీగా రోడ్లు ప్రమాదకరంగా
- ఉన్నాయో గుర్తించి జాబితా సమర్పించాలి....
- ఎస్పీ తో కలిసి కలెక్టర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం...
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 5, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా, రహదారి భద్రతా నియమాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రహదారి భద్రత పై జిల్లా ఎస్పీ రక్షితా కే మూర్తి తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సూచిన బోర్డులు ఏర్పాటు చేయడం, లైట్లు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వంటి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలాలవారీగా ఎక్కడెక్కడ రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయో గుర్తించి జాబితా సమర్పించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతా సమన్వయ కమిటీ అధికారులు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పర్యటించి ప్రమాదానికి గల కారణాలను గుర్తించి భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యల పై నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ప్రమాదకర స్థలాల్ని గుర్తించేందుకు వారానికి రెండు రోజులు కమిటీ సభ్యులు కేటాయించాలని ఆదేశించారు. అంతే కాకుండా, ఆయా ప్రాంతాల్లో అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. ఇక మున్సిపాలిటీలలో మ్యాన్ హోల్స్ మూసివేయడం, ప్రయాణికులకు అంతరాయం కలిగించేలా ఉన్న పెరిగిన చెట్లను అవసరమైన మేర తొలగించి ప్రమాదాల్ని నివారించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ముఖ్యంగా వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇకపోతే ఆర్టీసీ బస్సులు రహదారి పైన కాకుండా పక్కకు నిలిపే విధంగా సిబ్బందికి సూచించాలని రవాణా అధికారులకు ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో గతంలో కన్నా ప్రమాదాల రేటు తగ్గిందని దీనిని మరింత తగ్గించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు లైన్ డిపార్ట్మెంట్ శాఖల నుంచి రిపోర్టు సమర్పిస్తే లోపాలను అన్వేషించి, తద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని ప్రమాదాల్ని జరగకుండా అరికట్టేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా రోడ్లు భావనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేష్యా నాయక్, పంచాయతీ రాజ్ శాఖ ఈ.ఈ. మల్లయ్య, వనపర్తి మున్సిపల్ కమిషనర్, డి.యం. ఆర్టీసి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలా కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఇలా బీఆర్ఎస్‌లోకి తిరిగి వచ్చారు

### బిఆర్ఎస్ పార్టీ మల్దకల్ , పెద్దొడ్డి, నాగర్‌దొడ్డి, ఎంపీటీసీలు





రాత్రి మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో, మరుసటిరోజు తిరిగి బిఆర్ఎస్‌లో చేరిన ఎంపిటిసిలు

**గద్వాల ప్రతినిధి మార్చి 5 ప్రభాతవార్త:** గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణరావు సమక్షంలో సోమవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేస్తునటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మల్దకల్ ఎంపిటిసి జయమ్మ నర్సింహులు, పెద్దొడ్డి ఎంపిటిసి రాజు, నాగర్‌దొడ్డి ఎంపిటిసి సరోజమ్మ మహేష్‌లు తెలిపారు. సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, గద్వాల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లారెడ్డి, విఠలపురం, మాజీ ఎంపిటిసి షేక్ అవలి తదితరులు పాల్గొన్నారు. వీళ్ల పార్టీ మారి 24 గంటలు గడువక మంగళవారం ఉదయం తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ సారథ్యంలో బిఆర్ఎస్‌లోనే ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బలవంతం చేసి కండువా చేశారు. బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బలవంతం చేసి కండువా వేశారని తెలిపారు. అభివృద్ధికి సంబంధించి మాట్లాడుదామని చెప్పి ఏకంగా కండువా వేశారన్నారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి సమక్షంలో ఆ ముగ్గురు ఎంపీటీసీలు తిరిగి బిఆర్ఎస్ లేక దొడ్డి దారిన మా ప్రజాప్రతినిధులను బలవంతంగా కండువాలు మారుస్తున్నారు అన్నారు. విలేకరుల సమావేశంలో జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, మల్దకల్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రమేశ్‌రెడ్డి, నాయకి మధు, పరుశురాముడు, రంజిత్, తిమ్మరాజు, సవారన్న రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మునిరంగస్వామి జాతర..!!

- వారం రోజులుగా సాగిన జాతర.. - నిత్యాభిషేకాలు.. సాంస్కృతిక కార్యక్రమాలు..
- జాతరలో మౌళిక వసతుల కల్పనకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి రు.51వేల విరాళం..

**భూత్పూర్, మార్చి 5, ప్రభాతవార్త :** భూత్పూర్‌లో వారం రోజులుగా ఎంతో ఘనంగా, కన్నుల పండువగా సాగిన చింతల మునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) బుధవారంతో ముగియనున్నాయి. గడిచన వారం రోజుల పాటు నిత్యం అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర అలరించింది. భూత్పూర్‌తో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. పోయిన గురువారం నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆరంభం కాగా, గురువారం స్వామి, స్వామి వారి ఆభరణాల ఊరేగింపు, ఆలయ ప్రవేశం, రెండో రోజైన శుక్రవారం రథోత్సవం(తేరు), మూడో రోజైన శనివారం శకటోత్సవాలు(బండ్లు) ఆదివారం పుట్టసేవ, నాల్గో రోజైన సోమవారం స్వామి వారి కల్యాణోత్సవం, ఐదో రోజైన మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, చివరి రోజైన బుధవారం అపభృత సేవ ముగింపు ఉత్సవాలతో జాతర మహోత్సవాలు ముగిస్తాయి. జాతరలో భక్తులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టి మురళీధర్‌గౌడ్, భవాని దంపతులు నిత్యాన్నదానం నిర్వహించారు. అన్నదానంలో మున్సిపల్, మండల పరిషత్ అధ్యక్షులు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కదిరే శేఖర్‌రెడ్డిలు పాల్గొని వడ్డించారు. వారం రోజులు నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తుల్ని ఆనందడోలికల్లో మునిగి తేలారు. రుద్ర డాన్స్ అకాడెమి, ఎస్‌కె చందు డాన్స్ అకాడెమి వారిచే డ్యాన్స్‌లు, నృత్యాలు అలరించాయి. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బ్రహ్మానందచారి నాటక అకాడెమి భూత్పూర్ వారు నిర్వహించిన, ప్రదర్శించిన శ్రీకృష్ణరాయభారం నాటక ప్రదర్శన అందరిని అలరించింది. దుర్యోధనుడిగా మునిరంగస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బోరింగ్ నర్సింహులు అద్భుత ప్రదర్శన నిర్వహించారు. నాటక అకాడెమి చైర్మన్ టి మురళీధర్‌గౌడ్ దుర్యోధన పాత్రధారి బోరింగ్ నర్సింహులును ప్రత్యేకంగా అభినందించారు. జాతర మహోత్సవాలలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ నాగమ్మతో పాటు బీఆర్ఎస్ నాయకులు గడ్డం యాదయ్య, సత్తూర్ నారాయణగౌడ్, పులగుర్ల మల్లేష్, మొహ్మద్ సాధిక్, గడ్డం రాజు, గడ్డం ఎల్లప్ప, గడ్డం నర్సింహ, మండి ఆటో వెంకటయ్య, దొబ్బలి శ్రీశైలం, బజారు పరుశురాం, గడ్డం శ్రీనివాసులు, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, వడ్ల బ్రహ్మయ్య, గొడుగు వెంకటరాజులు, కాంగ్రెస్ పార్టీ నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా పాల్గొనడమే కాకుండా జాతరలో మౌళిక వసతుల కల్పనకు తన వంతు సహాయంగా రు.51వేలు ఆర్థిక సహాయం ఆలయ కమిటీకు అందజేశారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు నాయకులు గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్‌గౌడ్, హరియానాయక్, కొండన్న, నర్సింహులు, మద్దిగట్ల దెండు లక్ష్మీకాంత్‌రెడ్డి, పవన్‌కుమార్‌లతో పాటు బీజేపీ నుంచి రాష్ట్ర నాయకులు సుదర్శన్‌రెడ్డి, సత్తూర్ సత్తయ్యగౌడ్, గొడుగు అంజనేయులు, కప్పెట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అణిచివేత మహిళాల మనుగడకు గొడ్డలి పెట్టు..

### డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్



జనరల్ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికురాలికి ఘన సత్కారం చేస్తున్న సూపర్డెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్

**వనపర్తి టౌన్, మార్చి 5, ప్రభాతవార్త :** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వారోత్సవంలో జనరల్ ఆసుపత్రి పారిశుధ్య కార్మికురాలికి ఘన సత్కారం చేయడం జరిగింది. తరతరాల పితృస్వామ్య వ్యవస్థలో మహిళలపై అనేక ఆచారాలు కట్టుబాట్లు అణిచివేత లాంటి సామాజిక రుగ్మతలు మహిళల జీవనమనగడకు గొడ్డలి పెట్టు లాంటిదని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శ్రామిక మహిళలు ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. అంతకుముందు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేందర్ కుమార్ చాంబర్ లో ఉత్తమ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు గత మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శ్రీపాద రావు స్మృతి అవార్డును ఉత్తమ వైద్యుడిగా అందుకున్న వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కార్మికులు ఘనంగా సన్మానించి ఈ ఆవార్డు వనపర్తి జిల్లా కే తల మాణికమని అభినందించారు. ఈ సందర్భంగా జరిగన కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ..మహిళా మణులు అనునిత్యం అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మహిళల రక్షిణ కోసం ప్రభుత్వాలు అందిస్తున్న రక్షణ చట్టాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తు చైతన్యవంతంగా సామాజిక ఆర్థిక రంగాలతోపాటు మహిళా సాధికారత దిశగా రాణించాలని పిలుపునిచ్చారు. సదస్సు లో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి **సురేష్ మాట్లాడుతూ :** పని ప్రదేశాలలో మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడంతోపాటు మహిళలపై జరుగుతున్న హింస లైంగిక దాడులు పెడుతున్న ఈ ఆధునికకాలంలో కూడా పసిపిల్లల మొదలుకొని పండుముసలి మహిళాదాకా దారుణాలు పెరిగిపోతున్నాయని వా పోయారు. ఈకార్యక్రమంలో జనరల్‌ఆసుపత్రి ఆర్ఎంఓటు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ప్రభాకర్, ఏఐటియూసి జిల్లా నాయకులు రమేష్, ఆసు పత్రి యూనియన్ బ్రాంచ్‌నేతలు, మహిళాపారిశుద్ధ్య, సెక్యూరిటీ పేషంట్ కేర్‌కార్మికులు కళావతి, ఇందిరా, శకుంతలమ్మ, ప్రమిల, కవిత రాణి, శ్వేతా, భాగ్యమ్మ, పత్మ, శ్రీను, నరసింహ, మోహన్, సాయిబాబా, ఆంజనేయులు, రాము, శ్రీకాంత్, రాజేష్, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ రైతు ఉద్యమానికి మద్దతు..

### రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి..రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి



రైతులకు సభ్యత్వాలు అందిస్తున్న రైతు సంఘం నాయకులు

**వీపనగండ్ల, మార్చి5, ప్రభాతవార్త:** తెలంగాణ రైతు సంఘం (ఎఐకేఎస్) వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కల్వరల గ్రామంలో రైతులతో కలిసి రైతు సంఘం సభ్యత్వం బుధవారం నాడు చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో ఎన్నోరోజులనుండి రైతులకు రాతపూర్వకమైన హామీఇచ్చిన, కేంద్ర బిజెపిప్రభుత్వం అమలు చేయకుండా ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమాన్ని లాఠీలతో అనుచివేస్తూ ఇద్దరు రైతుల మరణానికి కారణమైన బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓడించాలని వారు డిమాండ్ చేశారు. పార్లమెంటులో కనీస మద్దతు ధరల చట్టం ఏర్పాటుచేయాలన్నారు. జూరాల కాలువ సాగునీరు రాకపోవడంతో మామిడితోటలు ఇతరపంటలు ఎండిపోవడం జరుగుతుంది. గోపాల్ దీన్నె రిజర్వాయర్‌లో రోజురోజుకు నీరు తగ్గడంతో త్రాగునీటి కూడా స మస్య ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చింది సాగు, తాగునీరుకు నీరు విడుదల చేసే విధంగా ప్ర యత్నం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు సత్యం, రైతు సంఘం గ్రామ నాయకులు రామస్వామి, వెంకటయ్య, నిరంజన్, కృష్ణయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సన్మానం



**మహబూబ్‌నగర్, మార్చి05 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జీవన్‌ను సహాయ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కడెక్కడి ప్రాంతాల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రలో చేరిన రోగుల ఆరోగ్య పరిస్థితులను ఒక కుటుంబ సభ్యునిగా తెలుసుకుంటూ వారిని తగిన వైద్యం అందిస్తూ 24/7 అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నటువంటి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జీవన్‌ను శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు జయకర్, చింతసాయి, బోయ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ కోసం తల వెంట్రుకల వితరణ

**ఆత్మకూర్ మార్చి 5 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని ఖానాపూరం గ్రామానికి చెందిన జ్ఞాన తేజ అనే యువకుడు క్యాన్సర్ నివారణ కోసం గత మూడు సంవత్సరాలుగా పెంచినటువంటి తల వేంట్రుకలను దానం చేశారు. ఈ మేరకు మంగళవారం రోజు క్యాన్సర్ నివారణ కోసం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక ట్రస్టుకు తన వెంట్రుకలను దానం చేసినట్లుగా ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడి పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్న నేపథ్యంలో అనాథలను అదుకునేందుకుగాను క్యాన్సర్‌నివారణకోసం గాను గత మూడుసంవత్సరాల నుండి వెంట్రుకలను పెంచడంతోపాటు పలువురికి క్యాన్సర్ నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా జ్ఞాన తేజ విలేకరులకు తెలిపారు.

## 7 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ పోటీలు

**వనపర్తి టౌన్, మార్చి 5, ప్రభాత వార్త :** జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీక్లబ్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 7 నుంచి 10 వ తేదీ వరకు నర్సిరెడ్డి, శంకరమ్మ స్మారక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి పురుషులు షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం నాడు ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడా కారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. వివరాలకు 9666349900, 70958518 11, 99664472360 ఫోన్ నంబర్లకి సంప్రదించాలని పేర్కొన్నారు.

## భక్తి మార్గంలో సిసి రోడ్డు పనులు వేగవంతం



**మల్దకల్ మార్చి 5 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీస్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెళ్లే భక్తి మార్గంలో 40 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులు మంగళవారం పూజతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈతో పాటు గోవిందు మల్దకల్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**బిజినేపల్లి, మార్చి 05 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన మూడుగిద్దల సుల్తాన్ అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి పరామర్శించి 5వేల ఆర్థికసహాయాన్ని అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. మంగికృష్ణయ్య, మంగిమురళి, గుంపాల రాములు, ముల్గర పరశురాములు, బొడ్డు అర్జున్, సాయిబాబు పాల్గొన్నారు.

# సమగ్ర వ్యవసాయంతోనే స్థిరమైన ఆర్థిక వృద్ధి

■కెవికె కో ఆర్డినేటర్ డాక్టర్ టి.ప్రభాకర్‌రెడ్డి

**బిజినేపల్లి, మార్చి5 ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతోనే స్థిరమైన ఆర్థికవృద్ధి లభిస్తుందని కెవికె కో ఆర్డినేటర్ డా. టి. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సమగ్ర వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు రైతులందరూ పంటలతో పాటు పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లపెంపకం చేపడుతూ ఖచ్చితమైన ఆదాయం పొందడమే కాకుండా పశువుల పేడను పొలంలో వేయడం ద్వారా భూసారాన్ని కూడా కాపాడారని వివరించారు. క్రమంగా వివిధ కారణాల దృష్ట్యా పశు సంపద లేని వ్యవసాయాన్ని రైతులు చేపడుతున్నారని చెప్పారు. కొంత మంది రైతులు, ఒకే ఒక వాణిజ్య పంట సాగుచేస్తూ నష్టపోతున్నారని, ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారడం, వర్షం అనుకున్న సమయానికి కావలసినంత కురవకపోవడంతో వ్యవసాయ కమతాలు కూడా ఛిన్న చిన్నవిగా అయిపోయి ఆదాయం లభించటం లేదన్నారు. కాబట్టి ప్రతి చిన్న, సన్నకారు రైతులు వాతావరణ పరిస్థితులకు, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనువుగా ఉండే వ్యవసాయ అనుబంధ రంగాలను ఎన్నుకొని ముందుకు సాగాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డా. ప్రగతి మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ విధానాల వల్ల రైతుకు ఒక వ్యవస్థలో నష్టం వచ్చినా మరో దానిలో వచ్చే రాబడి వల్ల ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. వ్యవసాయ వ్యర్థాల సమర్థ వినియోగం జరిగి, సాగు ఖర్చు తగ్గుతుందని వివరించారు. వంట చెఱకు, పశుగ్రాసాల కొరత ఉండక పోవడం పశుపోషణ ఆరోగ్యవంతంగా ఉంటుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు నిరంతర ఉపాధి, స్థిరమైన ఆదాయం లభించి, భూసార పర్యావరణ భద్రత లభిస్తుందని అన్నారు. ఉద్యాన పంటలు, పశుపోషణ, జీవాలపంపకం, అటవీ వ్యవసాయం మొదలైన వాటితో పాటు వ్యవసాయ వ్యర్థాలను వినియోగించుకోవాలన్నారు. నాబార్డు డిడిఎం షణ్ముఖచారి మాట్లాడుతూ నాబార్డు డిడిఎం షణ్ముఖచారి మాట్లాడుతూ కుటీర పరిశ్రమలైన పుట్టగొడుగుల పెంపకం, అటవి వ్యవసాయం లేదా ఉప ఉత్పత్తులను ఉపయోగించుకుంటూ కుటీర పరిశ్రమలైన పుట్టగొడుగుల పెంపకం, పట్టు పురుగులపెంపకం, తేనెటీగలపెంపకం, వర్మికంపోస్టింగ్, బయోగ్యాస్ యూనిట్లు వంటి వాటిపైన కూడా దృష్టి పెట్టాలని వివరించారు. నాబార్డు సంస్థ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న సన్నకారు రైతాంగానికి యువతకు అభివృద్ధి పడే అంశాలపై రుణాలు ఇస్తున్నారని వాటిని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. సమావేశంలో కెవికె శాస్త్రవేత్తలు బి. రాజశేఖర్, డా.శైల, డా.ఆదిశంకర్, డా.రామకృష్ణ, డా.జోష్ణ, ఉత్తమ రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి , శాస్త్రవేత్త డా. ప్రగతి


హాజరైన రైతులు, శాస్త్రవేత్తలు, అధికారులు

# పరీక్షలను పండుగలా భావించాలి

● మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి05 ప్రభాతవార్త:** పరీక్షలను పర్వదినంలా భావించి రాయాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో నిర్వహించిన ఎన్సీపిసిఆర్ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి, విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకుండా స్వేచ్ఛాయుత వాతావణంలో పరీక్షలు రాసేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సుమారు 200ల మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సీపిసిఆర్‌నుండి శ్రీధర్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఇష్టమైనటువంటి లక్ష్యాలను నిర్దేశించి వాటిని సాధించడం కొరకు విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రయత్నిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థుల కోసం ప్రతి రోజూ కనీసం ఒకగంట సమయాన్ని కేటాయించాలని, వారిలో వయసుతో పాటు వచ్చే శారీరక, మానసిక మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. వారు కొంత సమయం ఆడుకోవడానికి సరైన గంటలు నిద్రపోవడానికి కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ బాలు యాదవ్ బైకాని, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఏయస్సీ శ్రీకాంత్, మండల విద్యాశాఖ అధికారులు మంజులదేవి, జయశ్రీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రవిందర్


హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

# కన్నుల పండువగా ప్రారంభమైన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**కల్వకుర్తి, మార్చి5 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మిపద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా ప్రారంభమయ్యాయని దేవాలయ ఫౌం డర్ ట్రస్టీ కల్వ మనోహర్ తెలిపారు. బుధవారం ఉదయం5 గంటలకు సుప్రభాతసేవ పారాయణాలు, భజనలు, సాయంత్రం వాసవీక్లబ్, అవోపా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాత్రి7 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ప్రముఖులను ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వ మనోహర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు ఉన్నారు.


స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కల్వకుర్తిరూరల్, మార్చి 05 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించేందుకు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించామని హెచ్ఎం ఎల్లయ్యగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలనలో భాగంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాసునాయక్, నాయకులు దారమోని గణేష్, ఆరీఫ్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఉమాదేవి, పుష్పలత, పాండయ్య, భాగ్యమ్మ, తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.

# టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**ఇటిక్యాల, మార్చి 05 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం వెంటనే టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రొ॥ కోదండరాంకు డా. ప్రేమ్‌కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో టెట్ నోటిఫికేషన్ లేకుండా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులు నష్టపోతారని అలాగే టెట్ రాయని వారు, టెట్ అర్హత సాధించని వారు వేలాది మంది నిరుద్యోగులు టిటిసి, బీఈడి చేసి అర్హత పొందిన వారు టెట్ రాయని వారున్నారని వారిని దృష్టిలో ఉంచుకుని వారికి న్యాయం జరిగేలా టెట్ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రొ॥ కోదండరాంకు తెలంగాణరిసెర్చ్‌స్కాలర్స్ ప్రెసిడెంట్ డా. ప్రేమ్ కుమార్ వినతి పత్రం సమర్పించారు.


ప్రొ॥ కోదండరాంని కలిసి వినతి పత్రం ఇచ్చిన డా. ప్రేమ్‌కుమార్

# ఒకేసారి 2 ఉద్యోగాలు సాధించిన గృహిణి


ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రఫియాబేగంను అభినందిస్తున్న కుటుంబ సభ్యులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 5 ప్రభాతవార్త:** ఒక ఉద్యోగం సాధించడమే కష్టమైన నేటి తరుణంలో ఒక గృహిణి ఇంటి పనులు చక్కబెడుతూ ఒకేసారి 2 ఉద్యోగాలు సాధించి తోటి మహిళలకు ఆదర్శంగా నిలిచింది. మహబూబ్‌నగర్‌కు జిల్లాకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ ఖాదర్ కుమార్తె రఫియా బేగంకు నాగర్‌కర్నూల్‌కు జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డు హెడ్ మాస్టర్ అబ్దుల్ సమద్ కుమారుడు మైనార్టీ గురుకుల పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న షఫీక్ అహ్మద్‌తో కొంత కాలం క్రితం వివాహమైంది. రఫియాబేగం ఇంటి పనులు చక్కబెడుతూ కష్టపడి చదివి పోటీ పరీక్షలకు సిద్ధమైంది. ఉపాధ్యాయునిగా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలన్న తన లక్ష్యం కోసం కష్టపడి చదివి పరీక్షలు రాశారు. ఇటీవల విడుదలైన గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగ ఫలితాల్లో పీజీటీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 39వ ర్యాంక్ సాధించడంతో పాటు టీజీటీ ఫలితాల్లో కూడా ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించారు. భర్తషఫీక్ అహ్మెద్ ప్రోత్సాహంతో పాటు అత్తమామల సహకారంతో తాను ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలిగానని తెలిపారు.

# పల్స్ పోలియో విజయవంతం

**మహబూబ్‌నగర్, మార్చి05 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం నుండిమొదలైన పల్స్‌పోలియో కార్యక్రమంలో 1,10,136మంది పిల్లలకు గాను మొదటిరోజు 1,01,554 మంది పిల్లలకు పోలియో చుక్కలువేశారు. సోమ, మంగళ వారాల్లో జిల్లాలోని అన్ని టీమ్‌లు ఇండ్ల దగ్గరికి వెళ్లి 6269 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అదేవిధంగా బస్టాండ్ల లో, రైల్వే స్టేషన్లలో కలిపి 2,582 మంది పిల్లలకు, మొబైల్ టీముల ద్వారా 1611 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ విధంగా జిల్లా మొత్తంలో 1,12,016 మంది పిల్లలకు (101.5) పోలియో చుక్కలు వేసి విజయవంతంగా కార్యక్రమం ముగిసిందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.కృష్ణ, జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డా. శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు అంగన్‌వాడి ఆరోగ్య సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్టూరుకు వెళ్లే డొంక రోడ్డును బాగు చేయండి

## డొంక రోడ్డును నిర్మిస్తే గ్రామాల మధ్య దూరం తగ్గుతుంది : వెల్టూరు గ్రామస్తుల వినతి

**ఉప్పునుంతల, మార్చి05 ప్రభాతవార్త:** మండలంలోని కొరటికల్ తిప్పాపూర్ పిడబ్లునయడి రోడ్డు నుంచి వెల్టూరు గ్రామానికి వెళ్లే డొంక రోడ్డును బాగు చేయాలని వెల్టూరు గ్రామస్తులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఏకరువు పెట్టుకుంటున్నారు. ఈ మార్గం సాగు చేస్తే మండలంలోని పెనిమిళ్ళ, లత్తిపురం, గువ్వలోనిపల్లి, వెల్టూరు గ్రామాల ప్రజలు ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తూ ఉంటారు. వెల్టూరు డొంక రోడ్డు సరిగ్గా లేకపోవడం వలన వారు కొరటికల్ గ్రామం మీదుగా రావలసి వస్తుంది. దీంతో ప్రయాణ దూరం పెరిగి, సమయం వృధా అవుతున్నదని వారు ఆవేదన వ్యక్త చేస్తున్నారు. అదేవిధంగా తాడూరు, ఉప్పు నుంతల, తాడూరు, తిప్పాపూర్, రంగంపేట, గ్రామాల ప్రజలు, వెల్టూరు పశువుల సంతకు, శుభకార్యాలకు, పలు పనుల నిమిత్తం వెల్లాలంటే వారు కొరటికల్ మీదుగా వెళ్లాల్సి రావడంతో ప్రయాణ దూరం పెరిగిపోతుందని వాపోతున్నారు. వెల్టూరు డొంక రోడ్డును నిర్మిస్తే గ్రామాల మధ్య సుమారు ఐదు కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. గ్రామ రైతులు వ్యవసాయ పొలాలకు డొంక దారిన ప్రయాణం చేయాలంటే నానా ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డొంక రోడ్డులో భారీ గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బం దులు కలుగుతున్నట్లు చెబుతున్నారు. వర్షాకాలంలో డొంకరోడ్డు పెద్ద పెద్ద గోతులు ఏర్పడి అధ్వానంగా తయారైందని తెలిపారు. గ్రామ రైతులు, వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే తిప్పలు తప్పడం లేదంటున్నారు. గతం లో ఈరోడ్డును విస్మరించారని, ఇప్పటికైనాఅధికారులు, ప్రజా ప్రతి నిధు లు స్పందించి డొంక రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


వెల్టూరుకు వెళ్లే డొంక రోడ్డు

# బాలల హక్కుల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

## బాలల హక్కుల రక్షణకు తోడ్పడాలి : జిల్లా చైల్డ్ లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల

**లింగాల, మార్చి 05 ప్రభాతవార్త :** చదువు ద్వారానే మహిళలు చైతన్యమై వారికి సమాన అవకాశాలు సంఘంలో గౌరవం, దేశ అభివృద్ధి ఏర్పడతాయనినాగర్‌కర్నూల్ జిల్లాచైల్డ్‌లైన్ 1908 నిర్వాహకులు ప్రమీల అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిడబ్ల్యుఓ విజయలక్ష్మి ఆదేశం ప్రకారం విద్యార్థులకు బాలల హక్కుల పరిరక్షణపై, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు. అదేవిధంగా బాలికల చదువు ద్వారా అన్ని రంగాలలో రాణించిఅంతరాలు రూపుమాపి సమ సమాజం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థులు సామాజిక అంశాలపైఅవగాహన కలిగి ఉండాలని చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాహెర్‌పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా 1098 నిర్వాహకులు ప్రమీల

# కల్వకుర్తి ఎలక్ట్రికల్ పెయింట్స్ ఐరన్ హార్డ్‌వేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**కల్వకుర్తి, మార్చి05 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎలక్ట్రికల్ పెయింట్స్ ఐరన్ హార్డ్‌వేర్ అసోసియేషన్ నూతన కమిటీని మాజీ అధ్యక్షులు వీరబొమ్ము వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా భైరి కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శిగా భాస్కర్‌రావు, కోశాధికారిగా కొరివి వేణుగోపాల్‌తో పాటు పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని మాజీ అధ్యక్షులు వీరబొమ్ము వేణుగోపాల్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురునాయకులు తదితరులు ఉన్నారు.

# టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిసిన యాదిలాల్

**కల్వకుర్తి, మార్చి 05 ప్రభాతవార్త:** టీడీపీ పార్టీని తెలంగాణలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచించారని యాదిలాల్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ అండేకార్ యాదిలాల్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్రబాబునాయుడును పూలమాలలు, శాలువాలతోసత్కరించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకొని రావాలన్నారు.




# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన నాయకులు

**వెల్దండ, మార్చి 05 ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌నుహైదరాబాద్‌లోని సెక్రటరియేట్‌లో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, కంటోనిపల్లిమాజీ సర్పంచ్ పెద్దిరామకృష్ణలు మంగళవారం మంత్రిని కలిసిగ్రామాలకు బస్సు సౌకర్యాం కల్పించడంతో గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు.



# మృతుడి కుటుంబానికి ఆశాదీప్‌రెడ్డి సహకారంతో నిత్యావసర సరుకులు అందజేత



**వెల్దండ, మార్చి5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గ్రామస్తులు ఇట్టి విషయాన్ని ఆశాదీప్‌రెడ్డికి తెలియజేయడంతో కుటుంబానికి భరోసాగా నిలుస్తానని హామీ ఇస్తూ 50కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను గ్రామస్తులు అందించారు. కార్యక్రమంలో సుభాష్, ఆంజనేయులు, కృష్ణ, సైదులుతో పాటు తదితరులు ఉన్నారు.

# అమ్మవారి దర్శనం తాత్కాలిక నిలిపివేత


సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ అధికారులు

**అలంపూర్ మార్చి5 ప్రభాతవార్త :** జోగులంబ ఆలయాల్లో బుధవారము ఉదయం 11 గంటల నుంచి నాలుగు గంటల వరకు అమ్మవారి ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తున్నట్లు ఆలయ పాలక మండలి తెలిపింది. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ అధికారులు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మహా కుంభాభిషేకము కార్యక్రమములో భాగంగా జోగులాంబ అమ్మవారి ఆలయంలో అష్ట బంధన ద్రవ్యం సమర్పణ కార్యక్రమము నిర్వహించబడుతుంది. విగ్రహానికి పీఠానికి మధ్య ఉన్న ఖాళీలను, అష్ట బంధన ద్రవ్యము తో బిగించడం జరుగుతుంది. దీనివలన యంత్రమునకు నీరు చేరకుండా ఉంటుంది. కావున ఈ సమయంలో జోగుళాంబ అమ్మవారి ఆలయంలో ఏకాంతంగా అష్టబంధన ద్రవ్య సమర్పణ కార్యక్రమము నిర్వహించబడుతుంది. కాబట్టి ఈ సమయంలో భక్తులకు దర్శనాలు తాత్కాలికముగా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. స్వామి వారి ఆలయంలో యదాతథంగా దర్శనాలు ఉంటాయని ఆలయఅధికారులు తెలిపారు. సమావేశంలో ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు, ఈఓ పురేంధర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే



**అలంపూర్ మార్చి5 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన నాగర్‌కర్నూల్ పార్లమెంటు సమావేశానికి అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజేయుడుతో పాటు అలంపూర్ నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మాజీ సీఎం కేసీఆర్ ను ఎమ్మెల్యే విజేయుడు స్థానిక నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ సీఎంని కలిసినవారిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రఘురెడ్డి, నరేంధర్‌రెడ్డి, దేవేంధర్‌రెడ్డి, రమేష్, పరుశరాముడు, నాగేష్ తదితరులు ఉన్నారు.

# ఆర్టీసి బస్సు కిందపడి మహిళ మృతి

**వనపర్తి టౌన్ మార్చి 5 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో బస్సు కిందపడి గాయపడ్డ మహిళ చికిత్స పొందుతూ హైదరాబాదులోని అమీర్‌పేట్ వెల్నేస్ హాస్పిటల్ మృతి చెందింది. వనపర్తిలోని ఇంధిరా కాలనీకి చెందిన గోవిందమ్మ(50) ఏదుట్ల గ్రామానికి వెళ్లేందుకు నిన్న వనపర్తి టు పెద్దకొత్తపల్లి ఆర్టీసీ బస్సు టైర్లు వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డ ఆమెను స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై కొడుకు సాయికుమార్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్ అజాగ్రత్త వల్ల నడపడంతో జరిగిందని కంప్లైంట్ చేయడం జరిగింది. బస్సు నంబర్ టిఎస్.33.జేడ్006 డ్రైవర్ శ్రీనివాసులపై కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ జయన్న తెలిపారు.

# ఉప్పునుంతలలో పశువైద్య శిబిరం

**ఉప్పునుంతల, మార్చి05 ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖ వారి ఆదేశాల మేరకు మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో 234 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని పశువై ద్యాధికారి డా.నరెందర్ తెలిపారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారి డా.నరెందర్‌తో పాటు సిబ్బంది బాలకోటి, కమల, వెంకటేశ్వర్లు, హబీబ్ రైతులు పాల్గొన్నారు.



**నేడు రాయిచేడ్‌లో:** పశువులకు గాలికుంటవ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నేడు బుధవారం మండలంలోని రాయిచేడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా. నరెందర్ తెలిపారు. ఈ అవకాశాన్ని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నర్సరీల నిర్వహణపై శ్రద్ధ వహించాలి


సదగోడు నర్సరీలో మొక్కలకు నీరు పడుతున్న ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు

**ఉప్పునుంతల, మార్చి 05 ప్రభాతవార్త :** మండలంలోని సదగోడు కోసం గ్రామంలో నర్సరీల నిర్వహణపై శ్రద్ధ వహించాలని మండల అభివృద్ధి అధికారి లక్ష్మణ్‌రావు అన్నారు. మంగళవారం జప్తి సదగోడు గ్రామంలో నర్సరీని ఆయన సందర్శించారు. మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు పోసి పెంచాలని కార్యదర్శికి సూచించారు. మొక్కల పెంపకంపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఎంపిడిఓ లక్ష్మణ్‌రావుతో మండల పంచాయతీ అధికారినారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**కోయిల్‌కొండ, మార్చి 05 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీన్గర్ రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై. విద్యాసాగర్‌గౌడ్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రవి నాయకులు అన్నారు. మంగళవారం వారు మండల కేంద్రమైన కోయిల్‌కొండలో విలేఖరులతో మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో న్యాయయాత్ర సదస్సుకు శ్రీకారం చుట్టిన మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి నేడు పాలమూరు జిల్లాలో న్యాయయాత్ర ముగింపు సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం జరుగుతుందన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, పార్టీ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంకిళ్ల ఎంపిటిసి మహెందర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెర్కివీడ్ సత్యపాల్‌రెడ్డి, వింజమూర్ మాజీ సర్పంచ్ డి.రాజునాయక్, నేతలు పిట్ల శేఖర్, విట్టల్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

## ఎమ్మెల్సీ చల్లాకు జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ చల్లా వెంకటరాంరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఇటిక్యాల,మార్చి 05 ప్రభాతవార్త:** మచ్చలేని నాయకుడు అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలలో పట్టున్న నాయకుడు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం మండల సీనియర్ నాయకుడు తిమ్మాపురం నారాయణ నాయుడు, బి,సత్యం, బొట్టు ఈరన్న, నగేష్, ఉపేంద్రబాబు ఎమ్మెల్సీ ని కలిసి శాలువాతో సత్కరించి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## తైక్వాండోలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించిన అదనపు ఎస్పీ నాగేంద్రుడు



**నారాయణపేట ప్రతినిధి,మార్చి 05 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్కూల్ గేమ్స్‌లో మరికల్‌కు చెందిన పీస్ ఏంజిల్స్ హైస్కూల్ విద్యార్థులు 16 మంది పోటీలో పాల్గొనగా అందులో 12 మంది విద్యార్థులు ఫస్ట్ ప్లేస్ రావడం జరిగింది. వారిలో 1 గోల్డ్‌మెడల్, 4 సిల్వర్ మెడల్స్, 7 బ్రౌన్ మెడల్స్ రాగా వారందరికి మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు విద్యార్థులను అభినందించి మెడల్స్, ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనంనుండి చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి కనబర్చాలని, కరాటే తైక్వాండో నేర్చుకోవడం వల్ల విద్యార్థుల శారీరక ధారుఢ్యం పెరుగుతుందని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బి సిఐ రామ్‌లాల్, తహసిల్దార్ రాణాప్రతాప్‌సింగ్, కరస్పాండెంట్ కె. మల్లేష్, డైరెక్టర్ తిరుపతయ్య, కోచ్ వెంకటేష్, ప్రిన్సిపల్ రఘుజీవన్, పిఈటి సురేందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**నారాయణపేట ప్రతినిధి,మార్చి 05 ప్రభాతవార్త:** జిన్నారం వాగునుండి జిన్నారం గ్రామానికి ఇసుక తరలిస్తున్న బర్ల అశోక్ తండ్రి అంజన్న, ట్రాక్టర్ నం.టిఎస్06 యుడి 5385, బాల స్వామి తండ్రి హనుమంతు జిన్నారం ట్రాక్టర్ నం. టిఎస్ 38టి 0669 ట్రాక్టర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంద్భంగా ఎస్సై మురళి మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## లే అవుట్ నిబంధనకు లోబడి వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలి



లే అవుట్‌లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 05 ప్రభాతవార్త:** లే అవుట్ నిబంధనలకు లోబడి వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తెలిపారు. మంగళవారం పట్టణ పరిసరాలలోని లే అవుట్ ప్రాంతాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లే అవుట్ మ్యాప్ ద్వారా ప్రాంతాన్ని పరిశీలించి నిబంధనలకు లోబడి ఉందా లేదా అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వెంచర్లను ఉన్న వెంచర్లను తొలగించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 05 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం ముస్తాపేటలో డివైఎఫ్ఐ గ్రామ కమటి ఆధ్వర్యంలో గత ఐదవ తరగతిలో ప్రవేశానికి గురుకుల పరీక్షలకు సన్నద్ధం అవుతున్న ప్రాథమిక పాఠశాల ముస్తాపేట విద్యార్థులకు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) గ్రామ కమిటి ఆధ్వర్యంలో మాడల్ పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నేడు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలిగి చదువులో ప్రతిభ కనబర్చాలని మన పాఠశాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మోడల్‌పేపర్‌లో ప్రతిభ కనబర్చిన బిందు,భానుప్రకాష్‌లను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంజిలయ్యగౌడ్,మాజీ సర్పంచ్‌లు లాలప్ప, రంగయ్య గౌడ్, డివైఎఫ్ఐ నాయకులు గోవిందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు చారి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ కోచింగ్‌కు నేడే ఆఖరు

**మహబూబ్‌నగర్,మార్చి 05 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల శిక్షణ కోసం దరఖాస్తులకు మార్చి 6 చివరి తేదీ అని, అర్హులైన అభ్యర్థులు త్వరితగతిన డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌స్టడీ సర్కిల్.కో.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ అధికారి వి.పాండు, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడంశ్రీనివాస్ ఒకఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 10న జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

# గత పాలనలో పాలమూరుపై వివక్ష

- రాష్ట్రాన్ని లూఠీ చేసిన గత పాలకులు
- ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తాం
- నేటి సీఎం సభకు విజయవంతం చేయాలి
- డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి5, ప్రభాతవార్త:** గత పాలనలో పాలమూరు వివక్షకు గురైందని డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే జిమధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రలోని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన ఏర్పడ్డాక తొలిసారి ముఖ్యమంత్రి మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తున్న సందర్భంగా తామంతా ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు ఆయన తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ముఖ్యంగా పాలమూరును వివక్షకు గురి చేసి ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. పాలమూరు పరిశ్రమ లు, పెండింగ్ పనులు, ప్రాజెక్టులు అన్ని విషయాల్లో వివక్షకు గురిచేశారని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా వాసిగా నేడు ముఖ్యమంత్రి ఉన్నందునా తామంతా సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఆరు గ్యారంటీలను చెప్పినట్లుగానే అమలు చేస్తామన్నారు. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని గుర్తుచేశారు. 100 రోజుల్లో వంద శాతం హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఇదే నెలలో 11న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.జాగా ఉండి ఇల్లు కట్టుకునేవారికి రూ.5లక్షల సాయం అందిస్తామన్నారు. రైతురుణమాఫీపై కట్టుబడిఉన్నామని. రైతు భరోసా పథకాలకు అతి త్వరలో అందజేస్తామన్నారు.ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్, అటు కేంద్రంలో బీజేపీ పదేండ్లలో పాలమూరును ఎక్కడా పట్టించుకోలేదన్నారు. పాలమూరు ప్రాజుక్టుకు జాతీయ హోదా ఇస్తామని స్వయంగా మోడీ చెప్పాడని నేడుహామీ ఏమైందని ప్రశ్నించారు. పాలమూరు అభివృద్ధి జరగాలంటే మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు ఒకసారి బుద్ధి చెప్పినా ఇంకా మారలేదని, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మరని వాళ్ల అవినీతి అరాచకాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అయినా ప్రజలు బీఆర్ఎస్ నాయకులను నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. బుధవారం ఎంవీఎస్ కళాశాలలో జరిగే ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రజాదీవెన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, నాయకులు సిరాజ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు సంత స్థలంపై పూర్తి నివేదిక ఇవ్వండి

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**దేవాదాయక,రెవిన్యూ అధికారులకు ఆదేశం**



సంత స్థలం వివాదంపై కాంగ్రెస్ నాయకులతో చర్చిస్తున్న మంత్రి జూపల్లి

**పెబ్బేరు,మార్చి 5,ప్రభాతవార్త:** వివాదాస్పదంగా మారిన పెబ్బేరు సంత స్థలం పై న్యాయ నిపుణులతో చర్చించి అడ్డంకులను తొలగించెందుకు కృషి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.మాజీ సర్పంచు అక్కి సుశీల శ్రీనివాస్‌గౌడ్ కుమారుడి పెళ్లిశుభ కార్యంలో భాగంగా మంగళవారం వారి స్వగృహానికి చేరుకొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మారుతున్న రాజకీయ పరిణామలపై నాయకులతో చర్చించారు.గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పదంగా నెల కొన్న వారంతపు సంత స్థలం విషయాలను అడిగి తెలుసుకున్నారు.గత కొన్ని ఏండ్లు గా కొనసాగుతూ వస్తున్న సంద స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు చేసిన కుట్రలు,కుతంత్రాలను స్థానిక నాయకులు మంత్రి జూపల్లి దృష్టికి తీసుకువెళ్లారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన వారంతపు సంతలో ఒకటి పెబ్బేరు సంత అన్నారు.పెబ్బేరుకు గుండె కాయలాంటి ఆదాయవనరు ఉన్న సంత స్థలాన్ని కాపాడాలని స్థానికులు, నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.స్పందించిన మంత్రి జూపల్లి రాష్ట్ర స్థాయిలోని దేవాదాయ శాఖ,రెవిన్యూ శాఖ అధికారులతో సంత స్థలం పై చరవాణిలో చర్చించారు. భూరికార్డులు,సంత స్థలానికి సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.మంత్రి వెంట జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్,దయాకర్‌రెడ్డి,యుగేందర్‌రెడ్డి,రాములు,భానుప్రకాష్ రెడ్డి,షకీల్ తదితరులు ఉన్నారు.

## మన భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు

- అసెంబ్లీ ఎన్నికల్లో నియంతృత్వ పాలనకు అంతం
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ మన గళం వినిపించాలి
- వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో తెలిపించాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయ యాత్ర కార్నర్ మీటింగ్
- పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తునే కాదు.. మన భవిష్యత్తు కూడా నిర్ణయిస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరాస్తాలో చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్రను కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలే కాదు పాలమూరు ప్రజలు కూడా అసెంబ్లీ ఎన్నికల చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, నియంతృత్వ పాలనకు చమరగీతం పాడారని చెప్పారు. అయితే రానున్న రోజుల్లో వచ్చే పార్లమెంట్ ఎన్నికలు కూడా మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని, పార్లమెంట్ మన గొంతు వినిపించాలంటే మన సమస్యలపై గళమెత్తాలంటే పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఏర్పడ్డ రెండు నెలల్లోనే నాలుగు హామీలను అమలు చేశామని, ప్రతి హామీని తప్పక అమలు చేస్తామన్నారు. తెలంగాణ బడ్జెట్ 2లక్షల75వేలకోట్లు ఉందని అందులో తమకు కావాల్సినంత వాటా తెచ్చుకొని పాలమూరును అభివృద్ధి చేసుకుందామన్నారు. విద్యా,వైద్యంలో అశేషంగాఅభివృద్ధి చేయాలనే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టిలో ఉందని కాబట్టి అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగాలంటే వంశీచంద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో తెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం చల్లావంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ నేడు సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరులో వరాల జల్లు కురిపించేందుకు వస్తున్నారని,ఎన్నికల కోడ్ ఉన్నందునా శంకుస్థాపనలు చేయడానికి నిబంధనలు లేవని అందువల్లే హామీలు ఇస్తారని తెలిపారు. పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రిగా పాలమూరు గడ్డపై అడుగుపెడుతున్నాడని ఈ సందర్భం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మున్సిపల్ చైర్మన్‌ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, లక్ష్మణ్‌యాదవ్, మారెపల్లి సురేందర్‌రెడ్డి, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దతు మాఫియాకా.. ప్రజలకా..

**యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి**



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

**జడ్చర్ల, మార్చి05 ప్రభాతవార్త:** మిడ్జిల్ మండలం అయ్యావారిపల్లి గ్రామ శివారులో ఉన్న దుందుభి వాగులో ఉన్న ఇసుకను యథేచ్ఛగా తోడేస్తున్నగానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి ఆరోపించారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం బిజెపి మండల అధ్యక్షులు కావలి నరెందర్ ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లె తిరుపతి మాట్లాడుతూ గ్రామ సమీపంలో ప్రవహించే దుందుభి వాగు ఉండటం వల్ల గ్రామం చుట్టూ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు నిండుగా ఉన్నాయని వారు తెలిపారు. కానీ ఇప్పుడు తోడేళ్ల మాదిరిగా ఈ ఇసుకాసురులు ఉన్న ఇసుకను తోడేస్తుండడం వల్ల భూగర్భజలాలు ఎండిపోతున్నాయని తిరుపతి అన్నారు. ఇదేంటని ఫిర్యాదులు చేసి ప్రశ్నించి రైతులపై ఆ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారు దౌర్జన్యం చేస్తున్నారని ఆయన అన్నారు. వీరికి అధికారులు, పోలీసులు వత్తాసు పలుకుతూ రైతులపై గ్రామస్తులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే నిర్మాణాలను బూచీగా చూపించి ఇలా వాగులోని ఇసుకనంతా తోడేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని పల్లె తిరుపతి ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి సమాజానికి అన్నంపెట్టే రైతులపై దాడులు చేయడమే కాకుండా వారిపై అక్రమంగా కేసులు పెడుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని అన్నారు. అయ్యావారిపల్లి గ్రామ బొడ్రాయి సాక్షిగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నవారి అంతు చూస్తానని చేసిన వాగ్దానం ఏమైందని తిరుపతి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. మీ మద్దతు ఇసుక మాఫియాకా లేక రైతులకా తేల్చాలని కోరారు. ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుకను యధేచ్ఛగా తీసుకుపోతూ ఎన్నో ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకోకుండాఉదాసీనవైఖరిఅవలంబించడం దేనికిసంకేతమని ఎమ్మెల్యేను ప్రశ్నించారు.ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించి ఇసుకను తవ్వేస్తూ ఈ ప్రాంతంలో అలజడులకు కారణ మవుతున్న ఇసుక మాఫియా వారిపై కఠినంగా శిక్షించాలని తిరుపతి డిమాండ్ చేశారు. నేడు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో అయ్యావారిపల్లి రైతులతో కలిసి ఇసుక అక్రమాలపై వారి దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కావలి నరెందర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, గిరిజన అధ్యక్షులు నరేష్‌నాయక్, మండల కోశాధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 14పార్లమెంట్ స్థానాలు గెలుస్తాం..

- ఉమ్మడి పాలమూరులో రెండు స్థానాలు కాంగ్రెస్‌వే..
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి5,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 17పార్లమెంట్ స్థానాల్లో 14 స్థానాల్లో విజయం సాధిస్తామని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. క్రిస్టియన్ పల్లిలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించే పాలమూరు ప్రజాదీవెన సభ ప్రాంగణ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాలమూరు ప్రజల సమస్యలు తెలుసుకొని గత పదేండ్లలో ఉమ్మడి పాలమూరు ఏవిధంగా వివక్షకు గురైందో తెలిపేందుకే పాలమూరు న్యాయయాత్ర పేరుతో పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. అయితే గత 15రోజులుగా కొనసాగుతున్న యాత్ర బుధవారంతో ముగియనుందని, ముగింపు సభకు ముఖ్యఅతిథిగా సీఎం హాజరు కానున్నట్లు వంశీచంద్‌రెడ్డి తెలిపారు. ఇటివలే కోస్గిలో నిర్వహించిన మొదటి బహిరంగ సభలో కొడంగల్ నియోజకవర్గానికి వరాలు కురిపించారని నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలపథకంతో పాటు సుమారు5వేల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పాలమూరు ప్రజలు సీఎంసొంతగడ్డలో అడుగు పెడుతున్న సందర్భంగాఎంతోఆశలో ఎదురు చూస్తున్నారని చెప్పారు.ఆ మేరకు వెనకబడ్డ, గత పదేండ్లలో వివక్షకు గురైన పాలమూరు అభివృద్ధికి సీఎంరేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.మహబూబ్‌నగర్ నుంచేపార్లమెంట్ ఎన్నికలశంఖారావం పూరించనున్నట్లు వంశీ వెల్లడించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంట్‌స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, పాలమూరు గళాన్ని పార్లమెంట్‌లో వినిపించేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. నేటి సభకు ఉమ్మడి పాలమూరు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## న్యాయయాత్ర ముగింపు సభ పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,మార్చి5 ప్రభాతవార్త:** పాలమూరు ప్రజా దీవెన పాలమూరు న్యాయయాత్ర ముగింపు సభ పోస్టర్ ఎమ్మెల్యే వాటికి శ్రీహరి ప్రారంభించారు. బుధవారం సాయంత్రం 4 గం.లకు పాలమూరు జిల్లా కేంద్రంలో ఎంవిఎస్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. నేడు జరగబోయే భారీ బహిరంగ సభలో మక్తల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్తారని సభను విజయవంతం చేస్తారని పత్రికప్రకటనలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో మండలాలకు సంబంధించిన నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు..!

మొదటి పేజీ తరువాయి భాగం..

చేసిన అన్ని ప్లాట్లను విక్రయించి సొమ్ము కాజేసుకున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన వెంచర్లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన యాజమాని బావండ్ల మధు పేరిట ధరణిలో పాసు బుక్ నమోదై ఉండి అందులో అతనికి భూమి అలాగే ఉండటంతో ప్రతి యేటా రైతుబంధు డబ్బులు పడుతున్నాయని, అట్టి రైతుబంధు డబ్బులను వెంటనే ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలన్నారు. అక్రమ వెంచర్‌లో విక్రయించిన ప్లాట్ల లబ్ధిదారులకు తిరిగిడబ్బులు చెల్లించి వారికి న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా సర్వే నెం.54/ఉలో చేసిన వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించినస్థలాన్ని యథేచ్ఛగా ఆక్రమించుకొని అట్టి స్థలాన్ని ప్లాట్లలోని బై నెంబర్లు వేసి విక్రయించుకున్నారని పేర్కొన్నారు. కల్వకుర్తిలో వెలిసిన అక్రమ వెంచర్లపై మున్సిపల్ శాఖ అధికారులు కొరడా ఝుళిపించి ప్రజలకు న్యాయంచేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చిన్న రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



**గద్వాల ప్రతినిధి మార్చి5 ప్రభాతవార్త:** జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పూర్తి అదనపు బాధ్యతలను చేపట్టడం జరిగిందని తెలియజేశారు. విద్యాశాఖ అభివృ ద్ధికితన వంతుకృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## మా సంకల్పం వికసిత భారత్..!

మొదటి పేజీ తరువాయి భాగం..




రుద్రేశ్వర (రామప్ప) ఆలయం వద్ద తీర్థయాత్ర వారసత్వ పర్యాటక మౌలిక సదుపాయాల కల్పన కోసం 62 కోట్లు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమే అన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం 3 లక్షల కోట్లు మంజూరు చేసిందన్నారు. రాజకీయం వేరు ఎన్నికలు వేరు రాష్ట్ర అభివృద్ధి వేరని, అందుకే సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర సహకారం ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. నల్లధనం స్విస్ బ్యాంకుల్లో భారతీయులు వేసిన డబ్బులు వెనక్కి తీసుకువస్తే ప్రతి ఒక్కరికి 15 లక్షల చొప్పున వస్తుందని మోడీ అన్న విషయాన్ని గుర్తు చేశారు. దాన్ని కొందరు రాజకీయగా వక్రీకరించి తమకు ఓట్లు వేయించుకునేందుకు అబద్ధాలు చెబుతున్నారని కానీ అది సరైన పద్ధతి కాదన్నారు. తెలంగణ ఉద్యమ సమయంలో కెసిఆర్ బై ఎలక్షన్ సందర్భంలో రెండు నెలల్లో తెలంగాణ వస్తుందన్నారు. ఎన్నికల్లో గెలిచారు. రెండు నెలలు గడిచింది మూడు నెలలు గడిచింది ఇదే మాదిరిగా పత్రిక సమావేశం పెట్టినప్పుడు మీలాంటి పత్రిక మిత్రులు రెండు నెలల్లో తెలంగాణ వస్తుందన్నారు ఏమైందని ప్రశ్నించారు. లక్ష్యం గొప్పది దాని సాధించే ప్రయత్నంలో ఆలస్యం కావచ్చు కానీ అంతిమంగా తెలంగాణ వచ్చింది. అలాగే నల్లధనం వెనక్కి తెచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది. సంకల్పంతో ముందుకు పోతుందా లేదా అన్నది చూడాలి.ఈ రోజుల మోదీ గొప్ప విజేత ప్రపంచ దేశాల ప్రజల మనసుల్లో ఉన్న గొప్పవ్యక్తి. కవిత అరెస్టు అంశం ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ విచారణ చేస్తున్నదని, ఆ సంస్థకు స్వేచ్ఛను ఇవ్వాలనే ప్రభుత్వం దానిలో జోక్యం చేసుకోవడం లేదని తెలిపారు. అంతిమంగా ప్రభుత్వం సుపరిపాలన అందించాలన్నదే లక్ష్యంగా పని చేస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియన్ నాయక్, కృష్ణవర్ధన్‌రెడ్డి, పి.సత్యం, జిల్లా ప్రధానకార్యదర్శి నంబిరాజు, బుచ్చిరెడ్డి, అంజయ్య, చిన్న వీరయ్య, నారాయణయాదవ్,కె. సతీష్‌కుమార్, మఠం మైరునాథ్ తదితరులు పాల్గొన్నారు.